క్లుప్తంగా

కలెక్టర్ స్పందించాలి



మాట్లాడుతున్న వెంకటేశ్

దేవరకొండ : దేవరకొండ డివిజన్ పరిధిలో సంక్షేమ వసతి గృహాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్ స్పందించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్‌కార్యదర్శి బుడిగ వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం దేవరకొండలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ హాస్టళ్లల్లో అక్రమాలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు సమంజసం కాదు



మాట్లాడుతున్న ఎల్లేశ్

దేవరకొండ : బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్నపై అసత్య ఆరోపణలు సమంజసం కాదని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేశ్ అన్నారు. ఆదివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపూరి సోమన్నపై అసత్య ఆరోపణలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. దళిత బహుజనుల కోసం తన పాటల ద్వారా ఎంతో మందిని చైతన్యపర్చిన గాయకుడు ఏపూరి సోమన్నను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మల్లయ్య, స్టాలిన్, దేవయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

చింతపల్లి : మండల పరిధిలోని కుర్మేడు, గొల్లపల్లి, ప్రశాంతపురి తండాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన నాయకులు ఆదివారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవానిపవన్‌కుమార్, సంజీవరెడ్డి, దాసరి శ్రీనివాస్‌యాదవ్, నర్సింహారెడ్డి, వెంకటయ్యగౌడ్, నాగభూషణం పాల్గొన్నారు.

రైతులకు రూ.199లకే ప్రమాద బీమా

గుర్రంపోడు : రైతులకు ఏటా కేవలం రూ.199 ప్రీమియంతో మూడు లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు స్థానిక గ్రోమోర్ కంపెనీ మేనేజర్ వడ్డగోని సైదులు తెలిపారు. ఆదివారం గ్రోమోర్ సేవా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో రైతులకు అవగాహన కల్పించారు. రూ.199లు చెల్లించి రైతులు బాండ్ పేపర్ పొందవచ్చునని. పాముకాటు, రోడ్డు ప్రమాదం, విద్యుదాఘాతానికి, పిడుగుపాటులకు బీమా వర్తిస్తుందని తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



చింతపల్లి : ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

చింతపల్లి : ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెనుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. వారికి పీఎఫ్, ఈఎస్ఐ గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జూలూరి వెంకట్రాములు, మాడ్గుల సైదులు, మధ్యాహ్న భోజన కార్మికులు సైదమ్మ, రాములమ్మ, పార్వతమ్మ, జయమ్మ, అలివేలు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం తగదు

కొండమల్లేపల్లి : గ్రూప్స్-1 ప్రిలిమ్స్ పరీక్ష మరోసారి రద్దు కావడం టీఎస్‌పీఎస్సీ నిర్వహణ లోపానికి అద్దంపడుతుందని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడడం తగదని ఏబీవీపీ స్టూడెంట్ ఫర్ సేవా జిల్లా ఇన్‌చార్జ్ కొత్త అఖిల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

పేదల పక్షపాతి సీఎం కేసీఆర్

- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే భాస్కర్‌రావు



గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ పేదల పక్షపాతిగా సీఎం కేసీఆర్ నిలిచారని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. ఆదివారం వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో వార్డు సభ్యులతోపాటు 200మంది ఆయా పార్టీల కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల యువజన అధ్యక్షుడు పిండి సతీష్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే భాస్కర్‌రావుల సమక్షంలో పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి 24ఎంఎల్‌జీ 08 గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ బడుగులు, ఎమ్మెల్యే భాస్కర్ రావు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి, నాయకులు కందుల నాగిరెడ్డి, సందన బోయిన చంద్రయ్య, మాలవత్ రవీందర్‌నాయక్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, నిడుగొండ రామచంద్రు , తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్‌లో మంత్రి కేటీఆర్ మిర్యాలగూడలో పర్యటన



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అక్టోబర్ నెలలో మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు, భవనాలను ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే భాస్కర్‌రావు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే పట్టణంలోని డబుల్‌బెడ్ రూం ఇళ్లను, స్థానిక మినీ రవీంద్రభారతీ, వైకుంఠదామం , సంత్ సేవాలాల్ భవనం, మహాత్మా జ్యోతిబాపూలే, అంబేడ్కర్ భవన నిర్మాణ పనులను ఆయన మున్సిపల్ చైర్మన్ భార్గవ్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్‌రావుతో కలిసి పరిశీలించి మాట్లాడారు. మిగిలి ఉన్న నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ కమీషనర్ పూర్ణచందర్‌రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, సర్పంచ్ అశోక్‌రెడ్డి, మాలవత్ రవీందర్‌నాయక్, తహసీల్దార్ హరిబాబు, డీఈ గణేష్, సాయిలక్ష్మీ, ఏఈ రాంబాబు, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

చందంపేట : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండలంలోని ముర్పునూతల, గుంటిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను, ముర్పునూతల గ్రామంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించడంతో పాటు నిర్మాణం పూర్తయిన సీసీ రోడ్లను ప్రారంభించారు. గుంటిపల్లిలో కూడా గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించడంతో పాటు మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లా డారు. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు నూతన భవనాల మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, సర్పంచులు బొల్లు అలివేలు రామకృష్ణ, శంకర్‌రావు, ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి, వీరారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, గోవిందుయాదవ్, అనంతగిరి, శ్రీనివాస్‌గౌడ్, భానునాయక్, శంకర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, రమావత్ మోహన్‌కృష్ణ, శవ్వ నారయ్య, గన్నెబోయిన మల్లేశ్‌యాదవ్, మహాలక్ష్మయ్య, సర్పంచులు రవి, విఠల్‌రెడ్డి, అధికారులు ఎంఈఓ సామ్యనాయక్, పీఆర్‌డీఈ లింగారెడ్డి, జావిద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

దేవరకొండ : దేవరకొండ మండలం చీమలకుంటతండాకు చెందిన పలువురు ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుపాకుల సురేష్‌గౌడ్, చింతపల్లి సుభాష్, టీవీఎన్.రెడ్డి, రవీందర్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడికి సన్మానం

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియామకం అయిన జిల్లా శంకర్‌ను దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, వీరమోని అంజిగౌడ్, పొట్ట మధు, సయ్యద్, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో భాగస్వాములుకావాలి



హాలియా : మాట్లాడుతున్న సాయిప్రకాశ్

హాలియా : చదువుతో పాటు సామాజిక సేవలో విద్యార్థులు భాగస్వాములు కావాలని స్థానిక ఎంసీఎం డిగ్రీ, ఆల్ఫా జూనియర్ కళాశాలల ప్రిన్స్‌పాల్ కుకుడాల మంజులత అన్నారు. ఆదివారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్స్‌పాల్ మంజులత మాట్లాడుతూ క్రమ శిక్షణ, ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోని సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గంపల సత్యనారాయణ, కుకుడాల సాయి ప్రకాశ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ బంద్‌ను విజయవంతం చేయాలి



అభివాదం చేస్తున్న వివిధ సంఘాల నేతలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న చేపట్టిన మిర్యాలగూడ బంద్‌ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ కోరారు. ఆదివారం స్థానిక ఎన్ఎస్‌పీ అతిథి గృహంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వసతులు కలిగిన మిర్యాలగూడను జిల్లా ప్రకటించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ బంద్‌కు అన్ని వర్గాల ప్రజలందరూ సహకరించాలని కోరారు. వాణిజ్య, వ్యాపారాలు, విద్యా సంస్థలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నీలా మోహన్‌రావు, ఎంపీటీసీ సైదులు, కోల సైదులు, డాక్టర్ జాడీ రాజు, కళాకారులు దారం మల్లేష్ యాదవ్, మాలోతు దశరథనాయక్, దుర్గా ప్రసాద్, కోటయ్య, జయరాజు, సైదులు, పోగుల సైదులు, దుర్గయ్య తదితరులున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న లాలునాయక్

కొండమల్లేపల్లి : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండమల్లేపల్లిలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా ఆదివారం బీజేపీ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, కనీస వేతనం తదితర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాక నగేశ్, కుంభం గిరి, భూతరాజు భరత్, అంజినాయక్, జహీర్, వెంకటేశ్వర్లు, చందునాయక్, వర్యానాయక్, బావోజీ, చందు, భరత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు



కొండమల్లేపల్లి : పూజలు నిర్వహిస్తున్న భక్తులు



వేములపల్లి : అన్నదానం చేస్తున్న కరుణాకర్‌రెడ్డి

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని స్థానిక సాగర్ రోడ్డులో గల శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ఆదివారం పట్టణ ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు పూరి జనార్దన్, కోశాధికారి చందా ధనుంజయ, ముచ్చర్ల వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

చింతపల్లి : గ్రామాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ సతీష్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డు వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డిరవీనా దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గణేష్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పందుల సైదులు, వెంకటరమణ, శ్రీను, సైదులు, ప్రవీణ్,యాదగిరి, గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం: మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో గణేశ్ విగ్రహానికి ఆదివారం ప్రత్యేక పూజలు చేవారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 500మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దదేవులపల్లి ఎంపీటీసీ అంబటి రాము, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూజా కార్యక్రమాల్లో బుసిరెడ్డి

గుర్రంపోడు : మండలంలోని గుర్రంపోడు, చామలేడు, బొల్లారం, బుడ్డరెడ్డిగూడెం, కొప్పోలు, నడికూడ గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఆదివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, తిరుగుడు లింగారెడ్డి, షేక్ సయ్యద్‌మియా, బల్గూరి నగేష్ గౌడ్, గుండెబోయిన కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దదేవులపల్లిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ అంబటి రాము



చింతపల్లిలో..

జాయింట్ సెక్రటరీగా చందునాయక్

చందంపేట : మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెందిన నూన్సావత్ చందునాయక్‌ను చిరంజీవి యువత జాయింట్ సెక్రటరీగా నియామకమయ్యాడు. ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రమణం స్వామినాయుడు ఆదివారం నియామక ఉత్తర్వులు చిరంజీవి యూత్ అధ్యక్షులు వెంకన్న గౌడ్ చేతుల మీదుగా అందుకున్నాడు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



తిరుమలగిరి : ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రంలోని తూర్పుబజార్ నుంచి ఎస్సీ కాలనీకి వెళ్లే దారి పక్కన ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. చేతికి అందే ఎత్తులో ఉండటంతో పాటు రోడ్డు పక్కనే ఉంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షపు నీరు రోడ్డుపై నిలబడితే రోడ్డుకు కూడా ఎర్త్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత ప్రమాదకంగా ఉన్నా అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆకట్టుకున్న చిత్రకళా ప్రదర్శన



విద్యార్థులను అభినందిస్తున్న ఎన్ఆర్ఐ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల లోటాస్ హైస్కూల్‌లో ఆదివారం చిత్రకళా ప్రదర్శనను నిర్వహించారు. ఈ చిత్రకళా ప్రదర్శనలో 50మంది బాలబాలికలు 200మందికి పైగా పెన్సిల్ స్కెచ్‌లతో పాటు వివిధ రకాల కలర్లతో వేసిన బొమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ చిత్రలేఖనాన్ని ప్రవాస భారతీయుడు దుర్గా ప్రసాద్, లోటాస్ స్కూల్ చైర్మన్ వరప్రసాద్ ఈ ప్రదర్శనను తిలకించారు. ముందుగా జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డ్రాయింగ్ మాస్టర్ యినుగుర్తి విజయ్‌కుమార్‌తో విద్యార్థులను ఎన్ఆర్ఐ దుర్గా ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ రమేష్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలికి చేయూత



పెద్దదేవులపల్లిలో ఆర్థిక సాయం అందజేస్తున్న తోటి స్నేహితులు

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2012-13 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న స్నేహితురాలి భర్త ఇటీవల మృతిచెందాడు. దీంతో స్నేహితురాలు ఆపదలో ఉందని తెలుసుకున్న తోటి స్నేహితులు ఆదివారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో పూర్వ విద్యార్థులు పోగు చేసిన రూ.16 వేలు తోటి స్నేహితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చందనబోయిన కోటేష్, గుండెబోయిన చరణ్, కుమ్మరి కోటేష్, గంగుల రేణుఖ, అంబటి రేణుఖ, మంగినేపల్లి రమాదేవి, కూరాకుల మౌనిక, బుడిగ శంకరమ్మ, కలుముల పద్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

నాగార్జునసాగర్ : స్థానిక హిల్‌కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాంబాబు అత్త వడ్లమూడి సరస్వతి ఇటీవల మృతిచెందారు. ఆదివారం పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు రాంబాబును పరామర్శించారు. అనంతరం సరస్వతి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బిన్ని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణబ్రహ్మ నందరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవినాయక్, కృష్ణ, కిషన్, శివాజీ తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

‘చలో ఢిల్లీ’ని జయప్రదం చేయాలి



ప్రచార జాతాను ప్రారంభిస్తున్న ప్రభావతి

నల్లగొండ టౌన్ : మహిళా హక్కుల రక్షణ, భద్రత, భరోసా కోసం అక్టోబర్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం కోసం చేపట్టిన జీపు ప్రచార జాతాను ఆదివారం నల్లగొండలో ఆమె ప్రారంభించి మాట్లాడారు. కొండ అనురాధ, తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధని, గోలి వెంకటమ్మ, బొల్లెపల్లి మంజుల, ఎండీ.సుల్తానా, జంజిరాల ఉమా, చిన్నపాక మంజుల పాల్గొన్నారు.

నేడు ఆలయ హుండీ లెక్కింపు

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం స్టేజీ వద్ద ఉన్న శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ హుండీని సోమవారం లెక్కిస్తున్నట్లు ఆలయ చైర్మన్ అల్లుబెల్లి నర్సింహారెడ్డి, ఈఓ జల్లేపల్లి జయరామయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ సిబ్బంది సకాలంలో హాజరు కావాలన్నారు.

కమిటీ హాల్ ప్రహరీ ప్రారంభం

నల్లగొండ : పట్టణంలోని 30వ వార్డు హౌజింగ్ బోర్డులో కమిటీ హాల్ ప్రహరీని ఆదివారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ నవీన్‌కుమార్ గౌడ్, మార్కెట్ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ రమేష్, దత్తగణేశ్ ఉన్నారు.

కొత్త బ్రిడ్జి వద్ద భారీగా నిమజ్జనాలు



క్రేన్ సహకారంతో వినాయక విగ్రహాల నిమజ్జనం

నాగార్జునసాగర్ : రెండు రోజుల నుంచి నిమజ్జనానికి నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జివద్దకు వినాయకుల విగ్రహాలు అధిక సంఖ్యలో వస్తున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి విగ్రహాలను నాగార్జున సాగర్ తీసుకొస్తున్నారు. నల్లగొండ జిల్లాలోని పలుమండలాల నుండి విగ్రహాలను తెస్తున్నారు. పెద్దవూర మండల రెవెన్యూ, విజయపురిటౌన్ పోలీస్ శాఖలతో పాటు నందికొండ మున్సిపాలిటీ వారు సంయుక్తంగా కొత్తబ్రిడ్జి వద్ద వినాయక విగ్రహాలను నదిలోకి వదిలేందుకు ఏర్పాట్లు చేశారు. విగ్రహాలను క్రేన్‌తో వాహానుండి కిందికి దింపి బ్రిడ్జి మీదనుండి నదిలోకి వదులుతున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంపత్‌గౌడ్ మాట్లాడుతూ విగ్రహాలను తీసుక వచ్చే వారు సంయమనం పాటించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోలీసుల వద్ద విగ్రహం ఎక్కడనుండి తీసుకువచ్చారో వివరాలను నమోదు చేయించి వరుస క్రమంలో వాహనాలను పెట్టాలని సూచించారు. మద్యం సేవించిన వారు బ్రిడ్జి పక్కకు వెళ్లవద్దని, విగ్రహాన్ని నదిలోకి జారవిడిచే సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొండమల్లేపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



పెద్దవూర : సిద్ధార్థ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో..

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలను స్మరించుకున్నారు. అనంతరం 2003-2004 నాటి హెచ్ఎం పల్లా వెంకట్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనం చంద్రమౌళి, దామోర మురళి, రవీంద్రనాథ్, నూరుద్దీన్, ఓంకారం, బాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డి, రియాసత్ అలీ, వెంకటరమణ, పూర్వ విద్యార్థులు, వస్కుల యాదగిరి, పేర్ల జితేందర్, రెవెల్లి సత్యనారాయణ, కుందారపు సాయన్న, గుండెబోయిన లింగం, బెక్కం లింగ, బొడ్డుపల్లి నగేష్, శిరీష, సునీత, మంజుల, రజిత, మమత, వనిత తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రదేశాల్లో ఉంటూ అందరూ ఒకే ప్రదేశంలో కలుసుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం నాటి గురువులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికాలను అందించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, లక్ష్మణ్, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, ఖలీల్, హరీష్, సందీప్, శిరీష, స్వాతి, సరస్వతి, నాగరాజు, వెంకన్న, అనిల్‌రెడ్డి, ఉష, శ్రీకాంత్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.